01ATP15_01ATP15.qxd 15-07-2023 PM 10:46 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 16 జూలై 2023 పేజీలు : 04

# ఎమ్మెల్యే తిప్పేస్వామిపై సిబిఐ, సిఐడి విచారణ జరిపించాలి

## - రొళ్ల ఎంపిపి కవితా రంగేగౌడ్ - ఈ ఎమ్మెల్యేతో మహిళలకు రక్షణ లేదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రొళ్ల ఎంపిపి కవిత రంగే గౌడ్

**మడకశిర టౌన్, జులై 15 ప్రభాతవార్త**

అవినీతి అక్రమాలకు చిరునామాగా మారిన మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామిపై రాష్ట్ర ముఖ్యమంత్రి, వైకాపా అధినేత జగన్‌మోహన్ సిబిఐ, సిఐడిచే విచారణ జరిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని రొళ్ల మండలం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కవిత రంగే గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశ: ఏర్పాటు చేసి శాసనసభ్యుడుపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక పనులు చేస్తు్న ఎంఎల్ఏను తాను ప్రశ్నించినందుకు అకారణంగా నా భర్తపై అక్రమ కేసులు పెట్టించాడని విమర్శించారు. ప్రజా సంక్షేమ దృశ్య రాష్ట్ర ప్రభుత ం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ అభివృద్ధి పనులతో సిమెంట్‌ను సరఫరా చేస్తే అవినీతి అలవాటుపడ్డ స్థానిక ఎమ్మెల్యే వాటిని పక్కాగా పథకం ప్రకారం పక్కదారి పట్టించడంలో చేస్తున్న ఎమ్మెల్యే కీలకపాత్ర వహించాడని ఆమె ఆరోపించారు. మహిళ సాధికారతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఖాళీపడ్డ అంగన్‌వాడీ పోస్టులు భర్తీకి పూనుకుంటే సైతం ఇంట్లో సరుకులు మాదిరిగా అభ్యర్థుల నడుమ పోటీని ఉస గొల్పి 10వేల నుంచి లక్షలాది రూపాయలను సొమ్మును దండుకొని అర్హతకు పాత్ర వేసి అనర్హులకు అందలమెక్కించిన ఘనత ఆయనకే దక్కిందని తూర్పారబట్టారు. వ్యవసాయానికి ప్రాధాన్యతమిస్తూ దేశానికే వెన్నెముఖగా నిలుస్తున్న అన్నదాతకు అండగా నిలవడం కోసం పూర్తి రాయితీతో మినీ వేరుశనగ కిట్లను అందించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో వాటిని కూడా నల్ల బజార్‌లో అమ్ముకోవడానికి కక్కుర్తికి అలవాడు పడ్డ ఎమ్మెల్యే చెప్పిన వారికి, తన దగ్గర పని చేస్తున్న వర్గీయులకు మాత్రమే ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడంతో సంబంధిత అధికారులు సైతం నిస్సహాయ స్థితిలో పంపడానికి సిద్ధమైన తీరును తప్పు పట్టి వ్యతిరేకించడంతో మాపై ఎమ్మెల్యే తప్పుడు కేసులు బనాయించి దౌర్జన్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి ప్రజా కంటక ఎ మ్మెల్యే తిప్పేస్వామి, ఆయన వర్గీయుల నుంచి నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉంటున్న నేపథ్యంలో మమ్మల్ని రక్షించండంటూ పత్రికా ఉఖంగా పోలీస్‌శాఖను ఎంపిపి కవితా రంగే గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆమె భర్త రంగేగౌడ్ మాట్లాడుతూ.. గడపగడప కార్యక్రమంలో వెళ్లాలంటే మహిళలు అని చూడకుండా మీద మీదకు పడడం, వెకిలి చేష్టలు చేస్తూ అసభ్య కరంగా ప్రవర్తిస్తు వస్తున్నాడని, దీంతో నా భార్య గడపగడప కార్యక్రమానికి వెళ్లడానికి జంకుతూ ఇంటికి పరిమితం కావాల్సిన కడు దయనీయ పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అక్రమాలకు చెయ్యి కలిపితే మాత్రమే వదిలిపెడతారు లేదంటే అక్రమ కేసులు పెట్టి అణచివేయడానికి కుటిల యత్నంకు పాల్పడతారని ఘాటుగా విమర్శించారు.

# వైసిపిలో ఐక్యతారాగం..నిజమేనా ?

## - చేతులు కలిపిన ఇక్బాల్, నవీన్ - పార్టీ బలోపేతానికేనని ప్రకటన -దీపికావేణుకు చెక్ పట్టేందుకేనా..?



మీడియాతో ఇక్బాల్, నవీన్



I ఏప్రిల్ 2019లో ఐక్యతసమావేశం దృశ్యం (ఫైల్ ఫోటో)



పార్టీ ఇన్‌చార్జ్ దీపికావేణు

**హిందూపురం, జూలై 15 ప్రభాతవార్త**

*నాలుగేళ్ల పాటు కత్తులు దూసుకున్న ఎంఎల్‌సి ఇక్బాల్, ఏపి ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ నవీన్ అకస్మాత్తుగా చేతులు కలపడం అటు వైసిపి క్యాడర్, ఇటు రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనం రేపింది. పార్టీని పటిష్టం చేసేందుకే కలిశామని వారిద్దరు మీడియాకు చెప్పడం..ఆ మాటలు నిజమేనా అన్న సందేహాలు ఆయా వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.*

హిందూపురం నియోజకవర్గంలో థర్టీ ఇయర్స్ పొలికల్ ఇండస్ట్రీ రికార్డు కలిగిన నవీన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటి సల్ప తేడాతో ఓటమి చెందారు. ఆ తరువాత పార్టీలో తన పట్టు నిలపుకుంటూ 2019 ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ దాదాపు ఖాయమనుకున్న సమయంలో ఊహించని రీతిలో పార్టీ అధిష్టానం మైనార్టీ కార్డును ప్రయోగిస్తూ రిటైర్డ్ ఐపిఎస్ మహమ్మద్‌ఇక్బాల్‌ను రంగంలోకి దింపింది. ఆ ఎన్నికల్లో నవీన్ సహకరించకపోవడం వల్లే తాను ఓటమి చెందానని ఇక్బాల్ అధిష్టానానికి ఫిర్యాదు చేయడం, పలుమార్లు మీటింగ్‌లో చెప్పడం జరిగింది. అనంతరం నాలుగేళ్ల పాటు జరిగిన పరిణామాలను పరిశీలిస్తే వారిద్దరి మధ్య పచ్చని గడ్డి వేస్తే భంగుమన్న రీతిలో పరిస్థితి నెలకొంది. ఇక్బాల్ ఓ వైపు, అసమ్మతి మరోవైపు రాజకీయం సాగింది. నవీన్ సహాయ అసమ్మతి నాయకులపై పోలీసు కేసులు పెట్టడం, దానికి ఇక్బాల్ కారణమని వారు ఆరోపించడం జరిగింది. అదే సమయంలో కిందిస్థాయి నాయకులు, కౌన్సిలర్లు పలుమార్లు రెండు వర్గాల వారు బాహాబాహికి దిగారు. అసమ్మతి నాయకులు పెద్దసంఖ్యలో ఏకమై అధిష్టానానికి సుదీర్ఘంగా ఫిర్యాదులు చేస్తూ ఇక్బాల్‌కు వ్యతిరేకంగా కారా ్యచరణ చేశారు. కాగా 2019 ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికి ఇక్బాల్ స్థానికంగానే వుంటూ పార్టీ క్యాడర్, ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు. 2024 ఎన్నికల వరకు తానే ఇన్‌చార్జ్‌గా వుంటూ ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందని భావించిన ఇక్బాల్ ఆ దిశగా తనదైనశైలిలో పావులు కదిపారు. అయితే పార్టీలోని గ్రూపులను కలుపుకుని పోయే విషయంలో విఫలం చెందారని అసమ్మతి నాయకులు ఆయనను టార్గెట్ చేశారు. అయితే అసమ్మతి నాయకుల సుదీర్ఘ పోరు పార్టీ పెద్దల అండతో ఇక్బాల్‌ను ఇటీవల ఆ పార్టీ ఇన్‌చార్జ్ పదవి నుండి తొలగించి దీపికావేణును నియమించారు. దీంతో అటు ఇక్బాల్, ఇటు నవీన్ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో శత్రువులుగా వున్న ఇక్బాల్, నవీన్‌లు శనివారం చేతులు కలిపారు. మధ్యాహ్నం త్యాగరాజనగర్‌లోని వైసిపి కౌన్సిలర్ నివాసంలో రహస్యంగా భేటీ అయ్యారు. వీరిద్దరితో పాటు మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ జబీవుల్లా, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు. మీటింగ్ సమయంలో చర్చించుకున్న అంశాలు బయటకు లీక్ చేస్తారన్న అనుమానంతో పాల్గొన్న వారి సెల్‌ఫోన్లను హాల్ బయటే వుంచినట్లు తెలిసింది. సమావేశం అనంతరం బయటకు రాగా మీడియా అడిగిన ప్రశ్నలకు నవీన్, ఇక్బాల్ సంయుక్తంగా సమాధానాలు ఇచ్చారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని మీడియా సృష్టించిదేనని వారు చెప్పగా నాలుగేళ్లుగా మీ మీ చర్యలే అందుకు ఉదాహరణ అని మీడియా ప్రతినిధులు స్పష్టం చేశారు. కొత్త ఇన్‌చార్జ్ దీపికావేణుతో కలిసి పనిచేస్తారా అని ప్రశ్నించగా ఇన్‌చార్జ్ కాదు..సమన్వయకర్త అని నవీన్ బదులు ఇచ్చారు. సహకారం అందించే విషయంపై సమాధానం దాటవేస్తూ రెండు మూడు రోజుల్లో స్పష్టత వస్తుందన్నారు. అయితే హిందూపురంలో పార్టీని బలోపేతం చేస్తామని వచ్చే ఎన్నికల్లో వైసిపి జెండా ఎగురవేస్తామని వారిద్దరు పేర్కొన్నారు. ఇదిలా వుండగా 2019 ఎన్నికల సందర్భంలో ఏప్రిల్ 1న ఆ పార్టీ సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఇక్బాల్, నవీన్, చౌళూరు రామకృష్ణారెడ్డి, తదితరులు సమావేశమై తామంతా ఐక్యంగా వున్నట్లు మీడియా ఎదుట ప్రకటించారు. ఈ మీటింగ్ పెట్టిన రెండు మూడు రోజుల్లోనే ఆ నాయకులు యదావిధిగా తమ గ్రూపు రాజకీయాలు కొనసాగించారు. తాజాగా వైరి పక్షాలుగా వున్న ఇక్బాల్, నవీన్‌లు ఏకం కావడం నూతన సమన్వయకర్త దీపికావేణుకు చెక్ పెట్టేందుకేనా అని రాజకీయ వర్గాల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వైసిపిలో అనూహ్య రీతిలో వినిపించిన ఐక్యతారాగం ఎన్ని రోజులు వుంటుందోనని ఆ పార్టీ వర్గాలే అనుమానాలు వ ్యక్తం చేస్తున్నాయి. కాగా వైసిపిలో గ్రూపులు పక్కన పెట్టి అందరూ ఐక్యంగా అభ్యర్థి ఎవరైనా సరే గెలుపు కోసం పనిచేస్తే బాలకృష్ణపై స్వల్ప మెజార్టీతో గెలవడం లేదా గట్టి పోటీ ఇవ్వడం సాధ్యమేనని ఆ పార్టీ కార్యకర్తలు పేర్కొంటున్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే



ఎమ్మెల్యే వైవిఆర్ ప్రజలతో మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 15 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార ్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డితో పాటు వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ రామచంద్ర, 63 కులాల చైర్మన్ ప్రవీణ్‌కుమార్, తదితరులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ఓర్వలేని చంద్రబాబు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం అవే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొనడం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. సమస్యలు ఏవైనా వుంటే వాలంటీర్ల ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. మరోదఫా జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, మార్కెట్‌యార్డుచైర్మన్ సునీలయాదవ్, సర్పంచు చిన్నరంగయ్య, ఎంపిపి విశాలాక్షి, జెడ్‌టిపిటిసి రాధికాయాదవ్, తహశీల్దార్ మహబూబ్‌బాష, ఎంపిడిఒ శ్రీనివాసులు, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, సంబంధిత అధికారులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలు.. పేదలుగా ఉండాలన్నదే ప్రతిపక్షాల ప్రయత్నం

## - సమస్యల పరిష్కారం చూపేందుకే జెకెసి కార్యక్రమం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత



లబ్దిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జులై 15 ప్రభాతవార్త**

రాష్ట్రంలో పేదలు పేదలుగా ఉండాలన్నదే ప్రతిపక్ష పార్టీల విధానమని అందుకే పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అనంతపురం అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జగన్న సురక్ష కార్యక్రమంలోభాగంగా శనివారం నగరంలోని భవాని నగర్, నవోదయ కాలనీ, లక్ష్మినగర్, అనంతపురం రూరల్ పంచాయితీ కార్యాలయాల పరిధిలోని సచివాలయాల వద్ద జగనన్న సురక్ష క్యాంపులను నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా సభలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పాలనను కొనసాగిస్తున్నారన్నారు. ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలను అవినీతి రహితంగా పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా అందిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్నారన్నారు. పరిపాలనను ప్రజలకు చేరువచేయాలన్న సంకల్పంతో సచివాలయ వ్యవస్థ, వాలెంటీర్ వ్యవస్థను ఏరాపటు చేశారన్నారు. గతంలో సంక్షేమ పథకాలు కావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు అందుకు భిన్నంగా వాలెంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పరిపాలనను చేరువ చేశారన్నారు. నిశ్వార్థంగా వాలెంటీర్లు సేవలు అందిస్తూ ప్రజా మన్ననలను చూరగొంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయానికి అనుగుణంగా పని చేస్తుంటే రాజకీయంగా తమకు భవిష్యత్తు లేదన్న భయంతో ప్రతిపక్ష పార్టీలు బెంబేలెత్తుతున్నాయన్నారు. అందులోభాగంగా సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేస్తున్న వాలెంటీర్లపై ప్రతిపక్ష పార్టీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఐదేళ్లపాటు టీడీపీ, జనసేన, బిజెపి పార్టీలు కలిసి పని చేశాయని, నాడు ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని ఎందుకు చేయలేక పోయారని ప్రశ్నించారు. చిత్తశుద్దితో అభివృద్ధి, సంక్షేమాన్ని అభివృద్ధిని సమ పాలనలో పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు విశ్వసించరని మరోమారు ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి 2024 ఎన్నికల్లో అండగా నిలబడతారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో లబ్దిదారులకు 9 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, సర్పంచు ఉదయ్, ఉపసర్పంచు సుమిత్ర, జెసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతకుంట మధు, లక్ష్మన్న, కార్పోరేటర్లు సంపంగి రామాంజినేయులు, మీనాక్షమ్మ, దేవి, సుమతి, లక్ష్మిదేవి, బాబాఫకృద్దీన్, లీలావతి, ఇషాక్, హరిత, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్ పీరా, ఎంపిటిసి ఆశాజ్యోతి, మాజీ కార్పోరేటర్ పోతులయ్య, వైసీపీ నాయకులు నాగార్జునరెడ్డి, తిరుపాలు, దివాంజి, నాగేంద్ర, చిరంజీవి, చంద్రనాయక్, శీన, హుస్సేన్, రామాంజి, గంగాధర్, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, రంగారెడ్డి, గోవిందు, పంచాయితీ కార్యదర్శి ముత్యాలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి శిల్పకళ అద్భుతం

## - డిప్యూటి కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్



లేపాక్షి ఆలయాన్ని సందర్శిస్తున్న కాగ్ అధికారులు,



ఆలయ చరిత్ర తెలుసుకుంటున్న దృశ్యం

**లేపాక్షి, జూలై 15 ప్రభాతవార్త**

లేపాక్షి శిల్పకళ అద్భుతమని డిప్యూటి కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అదితిరాయ్‌చౌదరి, అదనపు డిప్యూటి కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ దేవికనాయక్‌లు పేర్కొన్నారు.

శనివారం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయాన్ని వారు సందర్శించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాసులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాలయంలోని చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అసంపూర్తిగా వున్న కళ్యాణమండపం, సీతమ్మ పాదం, అంతరిక్ష స ్తంభం, ఆలయంలోని చిత్రాలు, శిల్పాలు తదితర ఆలయ చరిత్రను ఆలయ గైడును అడిగి తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ దేవాలయ, ధర్మాదాయ ఆచారం ప్రకారం వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి శాలువాలతో సత్కరించి ప్రసాదాలు అందచేశారు. వారి వెంట తహశీల్దార్ బాబుతో పాటు రెవెన్యూ, పోలీసు సిబ్బంది వున్నారు.

# పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించండి

## -జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 15, ప్రభాతవార్త ప్రతినిధి:**



జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక మిటీతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా నందు పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి అవసరమైన ప్రోత్సహాన్ని అందించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఇపిసి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్టాండప్ ఇండియా, పిఎంఈజిపి క్రింద పరిశ్రమ స్థాపనకు ముందకు వచ్చే వారికి రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్‌లో పెండింగ్ కేసులను పరిష్కరించి ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 2020-23 కింద బిసి ఉమెన్, మెన్ క్యాటగిరి క్రింద 9 క్లైములకు మూలధన పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు కమిటీ ఆమోదించిందని, జగనన్న బడుగు వికాసం క్రింద ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారుకలు సంంధించి 16 క్లైములకు మూలధన పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఒక జిల్లా ఒక ప్రొడక్ట్ క్రింద ధర్మవరం పట్టు చీరలు-పావడాలు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్యాకెజ్డ్ డ్రింకింగ్ వాటర్ యూనిట్లు సక్రమంగా పని చేస్తున్నాయా? లేదా? చూడాలని, ఎక్కడైనా పని చేయకపోతే రెవెన్యూ పోలీస్, మున్సిపల్ కమీషనర్ పంచాయతీ సెక్రెటరీలు పరిశీలించి పూర్తి రిపోర్ట్ అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్.చాంద్‌బాషా, ఎపిఎస్‌పి డిసిఎల్ డిఇఇ మోసెస్, ఎపిపిసిబి ఎన్విరాన్‌మెంట్‌అధికారి కిషోర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మురళీ మోహన్, లీడ్ జిల్లా మేనేజర్ రమణకుమార్, ఎపి స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ బ్రాంచ్ మేనేజర్ వెంకట్ మహేష్, ఎస్‌సి, ఎస్‌టి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రి జిల్లా కో ఆర్డినేటర్ ప్రసాద్, నాబార్డ్ డిడిఎం అనురాధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర శిశు సంక్షేమ జాయింట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



**శింగనమల, జులై 15 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిశు సంక్షేమ జాయింట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని రాష్ట్రప్రభుత్వం నియమించింది. పలు జాయింట్ కమిటీలను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ ఏర్పాటు చేశారు. మొత్తం 12 మంది సభ్యులతో మహిళా శిశు సంక్షేమ జాయింట్ కమిటీ ఏర్పాటు కాగా విభాగానికి చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి వ్యవహరిస్తారు. అమెకు ఈ పదవి దక్కడంతో నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజలకు మేలు చేయడం ఇష్టంలేకనే ప్రతిపక్షాల విమర్శలు..!

**- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

**- రేణిమాలకుపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం**



ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొంటున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త :** ప్రజలకు మేలు చేయడాన్ని చూసి ఓర్చుకోలేకనే ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నాయని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేణిమాకుపల్లి గ్రామంలో శనివారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్ర మం జరుగగా ఆయన హాజరయ్యారు. ఎంపీడీఓ పి.చంద్రమౌళి, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నర సింహులు, ఎంపీటీసీ ఈశ్వర్‌బాబు తదితరులతో కలిసి గ్రామంలో ఇంటిం టికీ వెళ్లి గడిచిన నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను, వ్యక్తిగత లబ్ధిని వివరించే బ్రోచర్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సర్వేల పేరుతో వాలంటీర్లు వివరాలు అడుగుతున్నారని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దిగజారి మాట్లాడటమేనా చంద్రబాబు 40 ఏళ్ళ రాజకీయ అనుభవమని ఎద్దేవా చేశారు. వాలంటీర్ వ్యవస్థను చంపేయాలన్న ఉద్దేశంతోనే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నోటికొచ్చి నట్లు మాట్లాడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు, వక్ఫ్ బోర్డు సభ్యులు మీరాన్‌బాషా, పెన్న హోబిళం దేవస్థానం దర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, నాయకులు ఓబన్న, వేమన్న, స్థానిక నాయకులు జగదీష్, లింగన్న, వీరభద్రప్ప, సుదప్ప, హరీష్, ఎర్రిస్వామి, గోపాల్, ఓబుళపతి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యకు లభించిన శాశ్వత పరిష్కారం

**-కల్వర్టు పరిశీలనలో సర్పంచ్, ఎంపీపీ, జెడ్పీటీసీ**



కల్వర్టును పరిశీలిస్తున్న సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ తదితరులు

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త :** కల్వర్టు శిథిలమైపోయి వర్షాలు వచ్చినపుడు ప్రధాన మురుగునీటి కాలువ నిండిపోయి మురుగు మొత్తం ఇళ్లల్లో చేరి ప్రజలు పడుతున్న ఇబ్బందులకు 6 లక్షల రూపాయల వ్యయంతో నూతన కల్వర్టు నిర్మాణంతో శాశ్విత పరిష్కారం లభించిందని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత అన్నారు. శనివారం సర్పంచ్ ఎంపీపీ చందా చ ంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పట్టణంలోని 1వ వార్డు పాత బళ్లారి రోడ్డు పార్కు ఆంజినేయస్వామి గుడి సమీపంలో నూతన కల్వర్టు నిర్మించగా రెండు రోజుల క్రితం పూర్తి అయిన చదునుచేసే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుత్తి బానుబేగం, బోయ పద్మావతి, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, నాయకులు వడ్ల సలీమ్, మద్దికేర అన్వర్, పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# మహాశక్తి పథకాల ద్వారా ప్రతిమహిళా ఆర్థిక పరిస్థితులు మెరుగు



మహిళలకు మహాశక్తి పథకాలను వివరిస్తున్న టీడీపీ నేతలు

**రామగిరి, జులై 15 ప్రభాతవార్త :** మహాశక్తి పథకాల అమలు ద్వారా ప్రతి మహిళకు ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేందుకు ఎందగానో సహకరిస్తామని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. రామగిరి మండలం గుంతిమర్రి పంచాయితీ గంతి మర్రి గ్రామంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్‌మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి అందులోని విధి విధానాలు ప్రతి కుటుంబానికి ప్రతి అక్కకు ప్రతి చెల్లెకు ప్రతి రైతుకు ఏ విధంగా లబ్ది కలుగుతుందని సవినయంగా వివరిస్తూ మహాశక్తి పేరుతో ప్రచురితమైన మేనిఫెస్టో పాంప్లెట్లను ప్రతి ఇంటికీ ఇస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, సీనియర్ నాయకులు రామ్మూరి నాయుడు, పరంధామ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు ఎల్.శ్రీధర్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్ నాయకులు ఎస్.ఆంజినేయులు, అక్కులప్ప, డిపోతన్న, సుబ్బరాయుడు, స్థానిక నాయకులు బాలరాజు, బ్రహ్మ, చంద్రాయుడు, అక్కులప్ప, మాధవరెడ్డి, నారాయణస్వామి, వెంకటేష్, నాగరాజు, శంకరయ్య, మనోహర, డీలరు పెద్దన్నచ చిట్టి నారాయణస్వామి, ఎజ్జె శ్రీరాములు, కిష్టప్ప, జయరాములు, ఏజ్జె ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలనుసీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు



తరగతి గదులను సీజ్ చేయడంతో బయటే కూర్చిండిపోయిన విద్యార్థులు

**కొత్తచెరువు, జులై 15, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పెనుకొండ రహదారిలో శ్రీ చైతన్య ఈ టెక్నోస్కూల్ పేరుతో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు



పాఠశాలను సీజ్‌చేస్తున్న డిప్యూటీ డిఇఓ రంగస్వామి

లేకుండా అక్రమంగా అడ్మిషన్లు చేస్తూ తరగతులు నిర్వహించడంతో పాటు స్కూలు బస్సులను సైతం తిప్పుతుండడంతో విద్యాశాఖ అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా అందించిన సమాచారం మేరకు పెనుకొండ డిప్యూటీ డి.ఇ.ఓ సి.రంగస్వామి, మండల విద్యాశాఖ అధికారి పి.జయచంద్రలు పాఠశాలలను సందర్శించి శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యంతో పాఠశాలకు సంబంధించి గుర్తింపు లేకపోవడం, అనధికారికంగా పాఠశాలను నిర్వహిస్తుండడం పట్ల నోటీసులు జారీ చేసి పాఠశాలలను సీజ్ చేశారు. తరగతులు జరుగుతండగా అధికారులు వారిని బయటకు పంపించి వేసి పాఠశాలలను సీజ్ చేయడం జరిగింది. అక్కడున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల్లో అడ్మిషన్లు చేసుకొని మోసపోవద్దని సూచించారు. పాఠశాల సీజ్ చేసినప్పటికీ ఇంకా ఇలా కొనసాగితే మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నిర్వాహకులను హెచ్చరించారు.

# వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవం

**-శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు**



శ్రీవారి ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం ఆషాడ శుద్ధ త్రయోదశి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చన ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆయన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓగా భాస్కర్



స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

**అగళి, జులై 15 ప్రభాతవార్త :** మండలానికి నూతన ఎంఈఓగా భాస్కర్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అగళి-1 ఎంఈఓగా విధులు నిర్వహిస్తారు. ఎఫ్ఏసిగా వీరు నియమితులయ్యారు. మండలంలోని ఉపాధ్యాయులు వీరికి స్వాగతం పలికారు. అదే విధంగా జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, జయరామ్ తదితరులు ఎంఈఓకు స్వాగతం పలికారు.

# రాష్ట్ర బోయ వాల్మీకి చైర్మన్‌గా నియమించినందుకు హర్షం

**అగళి, జులై 15 ప్రభాతవార్త :** పెనుగొండకు చెందిన పొగాకు రామచంద్రను రాష్ట్ర బోయ వాల్మీకి సంఘం కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞథలు తెలపడంతోపాటు హర్షం వ్యక్తం చేశారు. వీరు బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి నిరంతరం పాటుపడుతున్నారని, ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీలో మెంబర్‌గా ఉన్నారని బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి విశేషంగా కృషి చేస్తున్నారని, వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో ఉండి సేవలు అందిస్తున్నారని తెలిపారు. మండల వైస్ ప్రెసిడెంట్ గాయత్రి హేమత్, సోషల్ మీడియా కో కన్వీనర్ రమేష్, నారాయణ, నాగరాజు, లింగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# మండుతున్న ధరలు

**అగళి, జులై 15 ప్రభాతవార్త :** నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు మండుతున్నాయి. వంటనూనెతో మొదలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలెండర్, చెక్కెర, పప్పు, ఉప్పు ఇలా ఒక్కటేమిటి అన్ని ధరలు ఒకటికి రెండు పలుకుతున్నాయి. దీనికి తోడు కూరగాయల ధరలు కూడా సామాన్యులు కొనలేని స్థాయికి ధరలు పెరిగాయి. పచ్చి మిర్చి కెజి 100, టమోటా 120, ఆలూరు 40, క్యారెట్ 70, బీన్స్ 80, గోరుచిక్కుడు 60, బెండకాయ 40, బీరకాయ 60, కాకర 70, బోండా మిరప 60 ఇలా ఒక పక్కనిత్యావసర ధరలు, ఇంకో పక్క కూరగాయల ధరలు ఈ వర్షాకాలం, చలికాలంలో ధరలు మండుతున్నాయి. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వీటిని ఒతరాత్ర కొనుగోలు చేసి రైతు బజారుద్వారా సామాన్యులకు తక్కువ ధరకు అందించాలని సామాన్యులు కోరుతున్నారు.

# రోడ్డు డ్రైనేజీలు ఏర్పాటు చేయండి

**- రోడ్డుపైబైఠాయించి నిరసన చేపట్టిన కాలనీ వాసులు**



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న కాలనీవాసులు



నిరసన కారులతో మాట్లాడుతున్న సిఐ

**పెనుకొండ, జులై 15 ప్రభాతవార్త :** కాలనీ రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని సిపిఎం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రమేష్, 3వ వార్డు టిడిపి కౌన్సిలర్ గిరి మాట్లాడుతూ.. కాలనీ ఏర్పడి 20 ఏళ్లు అవుతున్న కాలనీలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ ఉన్న చందంగా ఉందన్నారు. పలుమార్లు అధికారులదృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని వారు ఆరోపించారు. ఇందిరమ్మ కాలనీ అంటేనే అధికారులు వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా కాలనీలో సమస్యలు పరిష్కరించే వరకు ధర్నా కొనసాగిస్తామని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దాదాపు రెండు గంటలపాటు రాస్తారోకో కొనసాగింది. ఇక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయి ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. సిఐ కరుణాకరన్ పోలీస్ సిబ్బంది వచ్చి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రమేష్ అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం నగర పంచాయితీ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రియాజ్, సికిందర్, బాబా, ప్రశాంత్, వేణు, అశ్వత్ తప్ప, నాగరాజు, చలపతి, రామాంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పలకలు, పెన్నులు.. వితరణ



విద్యార్థులకు పెన్నులు, నోట్‌పుస్తకాలు తదితరాలు వితరణ చేస్తున్న దృశ్యం

**వజ్రకరూరు, జులై 15 ప్రభాతవార్త :** మండలంలోని ఛాయాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఛాయాపురంకు చెందిన ఎన్ఆర్ఐ పత్తిపాటి వెంకటేశ్వరప్రసాద్ దంపతులు (యుఎస్ఎ), వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన పత్తిపాటి ఫౌండేషన్ తరుపున పాఠశాల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు,పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, అట్టలు, పిల్లలకుపండ్లు మొదలగునవి పంచడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌లు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలోరిటైర్డ్ ఎడిఎ పి,.కోనయ్య, అగస్త్య లక్ష్మినారాయణ, పత్తిపాటి పావని పాల్గొన్నారు. పత్తిపాటి పావని మాట్లాడుతూ.. చదువుతోనే ఏదైనా సాధించగలమని, ఎన్నో ఉన్నత పదవులు వహించగలమని , విద్యార్థులు భాగా చదువుకుని మంచి ఉన్నతస్థాయికి చేరుకోవాలని, ఛాయాపురం ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విజయలక్ష్మి, ఖయ్యూమ్, నాగరాజు, చంద్రకళ, శకుంతల, శైలజాలు పాల్గొన్నారు.

# వరుణుడి కరుణకై ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 15 ప్రభాతవార్త :** ప్రజలకు తాగునీరు, సాగునీరు సమృద్ధిగా అందేందుకు వరుణుడు కరుణించి వర్షాలు కురిపించాలని ఆకాంక్షిస్తూ శనివారం వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గావించారు. స్థానిక శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శివునికి ప్రత్యేకంగా వరుణ పూజలు చేశారు. ప్రజలకు సమృద్ధిగా నీరు అందాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్లు రమణ, నరేష్, వరదరాజులు, జిల్లా నాయకులు బేడల వెంకటరాముడు, జీపు రమణ, అబ్దుల్, సుంకం రఫి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షలో లబ్ధిదారులకు సర్టిఫికెట్ల అందజేత



సర్టిఫికెట్లను అందచేస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం మేరకు అవసరమైన లబ్దిదారులకు సర్టిఫికెట్లను కాలయాపన లేకుండా అందచేస్తామని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్‌పర్సన్ వరలక్ష్మి పేర్కొన్నారు. గుత్తి ఆర్ఎస్‌లోని 5వ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 303 మంది కులదృవీకరణ, 271 మందికి ఆదాయ దృవీకరణపత్రాలను అందచేశారు. దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి సర్వే చేయించి సర్టిఫికెట్లు అందచేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాసరి పుష్పావతి, లక్ష్మీరాణి, వరదరాజులు, నాయకులు రంగస్వామి, సునీల్, రమణ, రమేష్‌రెడ్డి, మేనేజర్ మురళీధర్, చంద్ర, ఇమాంహుసేన్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో సీట్లు పెంచాలి



వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 15 ప్రభాతవార్త :** గుత్తిలోని బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సీట్ల సంఖ్య పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని రాయలసీమ విమోచన కమిటీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అత్యున్నత స్థాయిలో విద్యాబోధన జరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థినిలు గురుకులంలో విద్య అభ్యసించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో జెవివి అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గురుశంకర్, కాశీరావు, జ్ఞానేశ్వర్‌రెడ్డి, కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ భ్రమరాంబ, తదితరులు పాల్గొన్నారు.

# గేట్స్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ



ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 15 ప్రభాతవార్త :** పట్టణంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గత 14 రోజులుగా జరుగుతున్న ఉపాధ్యాయులకు డిజిటల్ ఎడ్యుకేషన్ విద్యావిధానం పట్ల జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా గుత్తి, గుంతకల్లు, పామిడి, వజ్రకరూరు మండలాలకు చెందిన దాదాపు 1400 మంది ఉపాధ్యాయులకు రీసోర్స్‌పర్సన్లు చంద్ర, రఘులు అధునాతన విద్యాబోధన పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. తద్వారా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అత్యుత్తమ బోధన చేసే అవకాశం కలుగుతుందని కళాశాల చైర్మన్ గజ్జల రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రవినాయక్, డైరెక్టర్ శ్రీవాణి, శ్రీధర్‌గౌడ్, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# పాల్తూరు నూతన ఎస్ఐగా సురేష్‌బాబు బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ సురేష్‌బాబు

**విడపనకల్లు, జూలై 15 ప్రభాతవార్త :** మండలంలోని పాల్తూరు పోలీసుస్టేషన్‌లో నూతన ఎస్ఐగా సురేష్‌బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న రామచంద్రయ్య సత్యసాయి జిల్లాకు బదిలీ కాగా గుంతకల్లు సబ్ డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సురేష్‌బాబు ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేదిలేదని, ఎవరైనా చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా వుంచుతామని ఎస్ఐ తెలిపారు.

# విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

**- హాస్టళ్లలో వందశాతం అడ్మిషన్లు పూర్తి చేయాలి**

**- హెచ్‌డబ్ల్యూఓలతో సమావేశంలో ఏఎస్‌డబ్ల్యూఓ బి.రామమోహన్**



హెచ్‌డబ్ల్యూఓలతో సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్‌డబ్ల్యూఓ బి.రామమోహన్

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని ఏఎస్‌డబ్ల్యూఓ బి.రామమోహన్ స్పష్టం చేశారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందుగల తన కార్యాలయంలో శనివారం తన పరిధిలోని మండలాల సాంఘిక సంక్షేమ వసతిగృహాల సంక్షేమ అధికారులతో (హెచ్‌డబ్ల్యూఓ) ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. హాస్టళ్లలో వందశాతం అడ్మిషన్లు పూర్తి చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తూచా తప్పకుండా అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతిరోజూ స్టడీ హవర్స్ తప్పక నిర్వహించాలని వర్కర్లు విధుల్లో ఉండేలా చూసుకోవాలన్నారు.విద్యార్థులకు వారానికి 3 సార్లు చికెన్, 6 కోడిగుడ్లు, 7 అరటిపండ్లు, 6 సార్లు పాలు, ప్రతిరోజూ ఏదో ఒకరకమైన స్నాక్స్, ప్రతి ఆదివారం మధ్యాన్నం చికెన్ బిర్యానీ తప్పక అందించాలన్నారు. పట్టణంలోని కళాశాల బాలికల హాస్టల్, బాలికల హాస్టల్-1, బాలుర హాస్టల్-1లో సీట్లు మిగిలిపోయాయని ఆయా హాస్టళ్లలో కులాలకు సంబంధం లేకుండా స్థానికేతరులకు సీట్లు ఇవ్వడం జరుగుతుందని ఏఎస్‌డబ్ల్యూఓ బి.రామమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హాస్టళ్ల వార్డెన్లు రాజేశ్వరి, జగన్నాథ్, ఓబుళయ్య, నాగభూషణ, లక్ష్మినారాయణమ్మ, రామలక్ష్మి, ధనుంజయ, సుగుణలు హాజరుకాగా అనుమతి లేకుండా సమావేశానికి గైర్హాజరైనందుకుగాను కొనకొండ్ల హాస్టల్ వార్డెన్ ఈశ్వరమ్మకు ఏఎస్‌డబ్ల్యూఓ మెమో జారీ చేశారు.

# మోపిడి గ్రామంలో జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపు

**- 161 మందికి 11 రకాల సర్టిఫికేట్ల పంపిణీ**



జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికేట్లు పొందిన వారితో ప్రజాప్రతినిధులు, అధికారులు

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మోపిడి గ్రామంలో శనివారం జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపు సర్పంచ్ సిద్దప్ప అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్, వైఎస్ ఎంపీపీ యం.నరసింహులు, ఆర్ఐ రామకృష్ణ ఎంఈఓ ఈశ్వరప్ప, ఎంపీటీసీ సుంకమ్మ, పంచాయతీ కార్యదర్శి ఎ.వి.రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 161 మంది లబ్దిదారులకు 11 రకాల సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిద్దప్ప మాట్లాడుతూ అర్హత ఉండి కూడా ఏ ఒక్కరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు ప్రసాద్, ఆంజినేయులు, లాలెప్ప, నాగరాజు, గృహ సారధులు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ ఉరవకొండ మండలశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా డి.పాండురంగ, ప్రధాన కార్యదర్శిగా బి.సి.ఓబన్న**



నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.పాండురంగ, బి.సి.ఓబన్నలను సన్మానిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త :** ఉరవకొండ మండలశాఖ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షులుగా డి.పాండురంగ, ప్రధాన కార్యదర్శిగా బి.సి.ఓబన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారిని నాయకులు శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో శనివారం ఏపీటీఎఫ్ సర్వసభ్య సమావేశం ఫెడరేషన్ జిల్లా అసోసియేట్ కార్యదర్శి బి.హనుమప్ప, ఉపాధ్యక్షులు సాకే భాస్కర్ అధ్యక్షతన జరుగగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఫెడరేషన్ గౌరవాధ్యక్షులుగా బి.కిష్టప్ప, ఉపాధ్యక్షులుగా టి.గోపాల్, యం.ఆదినారాయణ, కె.శ్రీదేవి, సి.నాగభూషణ, ఎ.రామన్న, సహాయ కార్యదర్శులుగా టి.వేణుగోపాల్, టి.నాగరాజు, యం.సనావుల్లా, సూర్యప్రకాష్, బి.సురేష్, డి.శ్రీనివాసులు, రేణుక, జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.భాస్కర్, బి.చంద్రశేఖర్, కె.రాముడు, కె.నాగేంద్ర, ఆర్.లోకేష్, వై.బి.చౌదరి, జె.నాగరాజు, ఎస్.రామకృష్ణ, గీతావాణి, భాగ్యమ్మ, ఎస్.శర్మస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బి.హనుమప్ప, సాకే భాస్కర్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, అక్రమ బదిలీలు ఆపాలని, బదిలీపై వచ్చే ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బి.నారాయణస్వామి, ఎస్.కిషోర్, విడపనకల్లు మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బి.నజీర్, వజ్రకరూరు మండల అధ్యక్షులు ఇమామ్, నాయకులు యం.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో విధ్వంసంతప్ప అభివృద్ధి ఎక్కడ..?!

**- జనసేన జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్**

**- ప్రారంభమైన జన ఘోష-జనసేన భరోసా**



కరపత్రాలు పంచుతూ పవన్‌కళ్యాణ్ లక్ష్యాలను వివరిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త :** వైసీపీ పాలనలో విధ్వంసం, ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు, అణచివేతలు తప్ప అభివృద్ధి ఎక్కడుందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ ప్రశ్నించారు. పార్టీ పిలుపు మేరకు శనివారం ఉరవకొండ పట్టణంలో 'జన ఘోష-జనసేన భరోసా' కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికీ వెళ్లి పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సిద్దాంతాలు, ఆశయాలను వివరిస్తూ జనసేన పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలను వివరించే కపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకివచ్చి దాదాపు నాలుగున్నరేళ్ళు గడుస్తుండగా ఉరవకొండ అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు సైతం ఏఒక్కటీ అమలు చేయలేదన్నారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా పారదర్శక పాలన ఒక్క పవన్‌కళ్యాణ్ తోనే సాధ్యమని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప మండలాల అధ్యక్షులు చంద్రశేఖర్, అచనాల కేశవ, నగేష్, సుధీర్, కార్యక్రమాల కమిటీ సభ్యులు విజయ్, అజయ్, కమిటీ సభ్యులు రాజేష్, అబ్దుల్, హరీష్, శంకర్, మల్లికార్జున, తిలక్, మనికుమార్, సోము, రవికుమార్ నాయక్, ఉమేష్, శ్యామ్‌కుమార్, రమేష్, దేవనాయక్, గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగి కుటుంబానికి అండగా నిలిచిన ఐబిసిసి గ్రాబీజ్ సంస్థ



మృతుడు అనిల్ (ఫైల్‌ఫోటో)

**కంబదూరు, జూలై 15 ప్రభాతవార్త** మండలంలోని నూతిమడుగు గ్రామానికి చెందిన విఆర్ఏ తలారి బొమ్మన్న, విజయలక్ష్మిల రెండవ కుమారుడు అనిల్ మహారాష్ట్రంలోని ఐబిసిసి గ్రాబీజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో డైరెక్టర్ సేలింగ్ నెట్వర్క్ మార్కెటింగ్‌లో ఉద్యోగం చేస్తూ కుటుంబానికి పెద్ద దిక్కుగా వుండేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. దాదాపు ఆ కంపెనీలో మూడు సంవత్సరాల పాటు పనిచేసిన అనిల్ ఈ ఏడాది మార్చి 27వతేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఉద్యోగి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ఆ సంస్థ మానవతా హృదయంతో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అనిల్ స్థానంలో మృతుడు సోదరుడైన తిమ్మరాజును నియమించినట్లు వారు మీడియాకు తెలిపారు. దీంతో మృతుని కుటుంబసభ్యులు ఐబిసిసి గ్రాబీజ్‌సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

# అంగన్‌వాడీ కార్యకర్తల కమిటీ ఎంపిక



ఎంపికైన కమిటీ సభ్యులు

**గుడిబండ, జులై 15 ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన గుడిబండ ప్రాజెక్టులో అంగన్‌వాడీ కార్యకర్తలు కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలుగా అమరాపురం నాగమణి, కార్యదర్శిగా ఫలారం మహాదేవమ్మ, కోశాధికారిగా చిగతుర్పి లక్ష్మీదేవిని ఎన్నుకున్నారు. ఈ క్రమంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మమ్మల్ని కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నందుకు అంగన్వాడీ కార్యకర్తలను కృతజ్ఞతలు తెలుపుతున్నామని అలాగే అంగన్‌వాడీ కార్యకర్తల హక్కులు, అభివృద్ధి కోసం పాటుపడతామని తెలిపారు.

04ATP13_04ATP13.qxd 15-07-2023 PM 10:47 Page 1



## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

**శెట్టూరు, జులై 15 ప్రభాతవార్త :** యాటకల్లు-2 సచివాలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకానికి సంబంధించి యాటకల్లు-2 సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలోభాగంగా ఉచిత దృవీకరణ పత్రాలు అందజేయడం జరిగంది. స్థానిక ప్రజా ప్రతినిధులు కార్యక్రమం గురించి తెలియజేస్తూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు మండల సచివాలయ కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, వేటగాళ్ల సర్పంచు రామాంజినేయులు, మాజీ ఎంపిపి రాంభీమప్ప, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, గ్రామ పెద్దలు, మూడు గ్రామాల ప్రజలు జగనన్న సురక్ష పథకం లబ్దిదారులు హాజరు కావడం జరిగింది.

## ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు

-ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

**బ్రహ్మసముద్రం జూలై 15 ప్రభాతవార్త, :** ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అదించిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎంపిపి కంభం చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు ప్రభు త్వం జగన్‌అన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలు ప్రజలకు అందించాలన్న కార్యక్రమంలో భాగంగా మండలంలోని యస్ కొండాపురం గ్రామ పంఛాయితీలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గోని ప్రజలకు అవసరమైన సేవలకు సంభందించిన సర్టిఫికేట్‌లను ప్రజలకు అందించారు ప్రతి ఒక్కరూ తమకు అవసరమైన సేవలు సచివాలయం ద్వారా ఉచితంగా పొందే అవకాశం జగనన్న సురక్ష కార్యక్రమంద్వారా సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలకిషన్, ఎంపిడీఓ దాసానాయక్, కన్వినర్ బసవరాజు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న వై.ఎస్.జగన్ పాలన..!

- జగనన్న సురక్ష సర్టిఫికేట్ల పంపిణీలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న జనరంజక పాలన నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని సచివాలయం-2 పరిధిలో శనివారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపుకు ఆయనతోపాటు ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఎంపీడీఓ పి.చంద్రమౌళి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు 11 రకాల సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పారదర్శక పాలనలో అర్హత ఉంటేచాలు ప్రభుత్వ పథకాలన్నీ లబ్దిదారుల ముంగిటకే అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి.వన్నప్ప, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వక్ఫ్ బోర్డు జిల్లా సభ్యులు మీరాన్‌బాషా, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, సచివాలయ కన్వీనర్లు ఈడిగ ప్రసాద్, పద్మావతి, మద్దికెర అన్వర్, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు యం.బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సులభంగా ధృవపత్రాలు



లబ్దిదారులకు సర్టిఫికెట్లను అందచేస్తున్న అధికారులు

**లేపాక్షి, జూలై 15 ప్రభాతవార్త :** మండలం లోని కంచిసముద్రం గ్రామ సచివాలయం ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 11 రకాల సేవలకు సంబంధించిన దృవీకరణపత్రాలను లబ్దిదారులకు అందచేశారు. అనంతరం వైసిపి నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకుని అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సులభంగా అందేలా వాటికి కావాల్సిన, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను ఎక్కడకు వెళ్లకుండా ఒక్క రోజులోనే అందేలా చేశారని తెలిపారు. అదేవిధంగా మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు వుంటే వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది దృష్టికి తీసుకెళితే వారు స్పందించి పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, ఎంపిటిసి ఆదినారాయణ, ఎంపిడిఒ నరసింహనాయుడు, డిప్యూటి తహశీల్దార్ కుమార్‌స్వామిరెడ్డి, స్థానిక నాయకులు గోపాలప్ప, శ్రీనివాసరెడ్డి, ఆనంద్, వెంకటేష్, శ్రీరామిరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, సురేష్, నారాయణస్వామి, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జిబి శివకుమార్



కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

**గుడిబండ, జులై 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కల్లురొప్పం గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు అనంతరాజు జన్మదిన వేడుకలు కల్లురొప్పం గ్రామం లోఘనంగా నిర్వహజంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైకాపా జిల్లాప్రధాన కార్యదర్శి జీబి శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతరాజు ప్రజలకు చేసిన సేవలను కొనియా డుతూ.. అనంతరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మందలపల్లి సర్పంచు అశ్వత్, మాజీ సర్పంచు ఈరలకప్ప, ఎంపిటిసిలు నాగేంద్ర సురేష్ పాతలింగప్ప, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వరదరాజులు, వైకాపా సీనియర్ నాయకుడు రమేష్, లక్ష్మినారాయణ, రాఘవేంద్ర, మురళీకృష్ణ, నాగేంద్ర తిమ్మేగౌడ్, ఈరన్న, త్యాగరాజు, నారాయణప్ప తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## మరో లక్ష రూపాయలు వెలుగులోకి

- కళ్యాణదుర్గం ప్రజలనే టార్గెట్ చేస్తున్నారా..
- మరో ఇద్దరిని మోసం చేసిన కర్ణాకట వాసులు
- వికలంగుడు నుంచి రూ.25వేలు వసూలు

**కళ్యాణదుర్గం టౌన్, జులై 15 ప్రభాతవార్త :** కళ్యాణదుర్గం ప్రజలనే ఫోన్ పే గూగుల్ పే ద్వారా కర్ణాటక వాసులు టార్గెట్ చేస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మీసేవ బాబు మోసపోయాడని తెలిసి, అలాగే మోసపోయామని మరో ఇద్దరు సమాచారం ఇచ్చారు. మెడ వీధిలో స్టేట్ బ్యాంకు పక్కన స్టేట్ బ్యాంకు బిసి పాయింట్ నిర్వహకు డు పాపం దివ్యాంగుడు బాలకృష్ణ కు కూడా 25వేలు రూపాయలు వేసి తీసుకెళ్లారు. మరుసటి రోజు బాలకృష్ణ అకౌంట్ లాక్ చేసి కర్ణాటక పోలీసులు ఫోన్ చేస్తే.. వ్యయ ప్రయాసాలు పడి అక్కడికి వెళ్లి డబ్బులు వెనక్కి కట్టి అకౌంట్ లాక్ తీసుకుని వచ్చి చాలా ఇబ్బందులు పడ్డానని బాధపడ్డా డు. ఆర్టిసి బస్టాండ్ వద్ద మరో స్టేట్ బ్యాంకు నిర్వహకులు తిప్పేస్వామితో కర్ణాటక వాసి వచ్చి 75వేలు ఫోన్ పే చేసి డబ్బులు తీసుకెళ్లారు. మరుసటి రోజు సేమ్ పోలీసులు ఫోన్ చేయడం అకౌంట్ లాక్ చేయడం జరిగింది. అనంతపురం పట్టణం కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో అప్లాం బాషా అనే మీసేవ నిర్వహకుడు కూడా కర్ణాటక వాసి లక్ష రూపాయలు ఇలానే చెప్పి మోసం చేయడంతో డబ్బులు కట్టి వచ్చాడు. కళ్యాణదుర్గం ఓ ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు దగ్గరకూడా 50వేలు జరిగినట్లు తెలిసింది. జూన్ 10న మీసేవ బాబుకు లక్ష రూపాయలు టోకరా ఇలా చూస్తుంటే పని కట్టుకునే ఒక ముఠాగా ఈ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## రైతు గోడును పట్టించుకోని విద్యుత్-శాఖ అధికారులు

-ట్రాన్స్‌ఫార్మర్ కోసం జనవరిలో దరఖాస్తు చేసుకున్న రైతు



రైతు గొల్ల ఈరన్న

**కంబదూరు, జూలై 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన గొల్ల ఈరన్న అనే రైతు జనవరి 5వతేదీన తన పొలంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ మరియు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తు చేసుకున్న నెలకే తమ సమస్యను పరిష్కరించాల్సిన విద్యుత్ అధికారులు తమ సమస్యను పట్టించుకోకుండా కాళ్ళు అరిగేలా విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికి తన గోడు పటి ్టంచుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రైతు తెలిపిన వివరాల ప్రకారం తనుకున్న 5 ఎకరాల పొలంలో బోరు వేయగా నీళ్లు కూడా పడ్డాయని తెలియచేశారు. అయితే పంట పండించుకోవడానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో నూతన కనెక్షన్ కొరకు దరఖాస్తు చేశానని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఒక రైతు ట్రాన్స్‌ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోపు సంబంధిత అధికారులు ఆ రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాల్సి వుంది. అయితే 6 నెలలు గడుస్తున్నా నియమ నిబంధనలకు ఇందుకు విరుద్దంగా కంబదూరు విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సంబంధిత రైతు బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సమస్యను గుర్తించి పరిష్కరించాలని రైతు కోరుతున్నారు.

## కల్వర్టు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



కల్వర్టు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరి, జులై 15 ప్రభాతవార్త**

రూరల్ మండల పరిధిలోని ఎగువపల్లి చెరువు మరువ ప్రాంతంలో కల్వర్టు నిర్మాణపు పనులకు శనివారం ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎగువపల్లి కల్వర్టు పనులు పూర్తి అయితే రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగదని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలకు రోడ్లు, కల్వర్టులు, డ్యాముల నిర్మాణపు పనులు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట ధ్వంసం చేసి హద్దులు వేసిన అధికారులు

- పాస్ పుస్తకాలు ఉండి 30 సంవత్సరాల నుంచి సాగులో ఉన్న రైతులు
- మాకు న్యాయం చేయమని రైతులు ఆవేదన



తొలగించిన పత్తి పంటను చూపుతున్న రైతులు

**బొమ్మనహాళ్, జులై 15 ప్రభాతవార్త** మండలంలోని ఉప్పర హాల్ గ్రామంలో 42 సర్వే నెంబర్‌కు సంబంధించి నరసింహులు, హేమావతి, వీరేష్, పక్కిరప్ప అనే రైతులు పత్తిపంట సాగు చేశారు. గ్రామ సమీపంలో స్మశానం హద్దులు ఏర్పాటు చేస్తున్నామని పత్తి పంటను తొలగించి హద్దులు ఏర్పాటు చేశారు. అధికారులు పంటను తొలగించాలని బాధితులు ఆరోపించారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు హద్దులు వేశారని ఆందోళన వ్యక్తం చేశారు. 30 సంవత్సరాల నుంచి ఆ భూమిలో సాగులో ఉన్నామని మాకు పాసుపుస్తకాలు ప్రభుత్వం మంజూరు చేసిందని బాధిత రైతులు తెలిపారు. 3 ఎకరాలు మాత్రమే స్మశాన వాటికకు సంబంధించిన భూమి ఉండగా, 11 ఎకరాలు ఉందని అధికారులు హద్దులు ఏర్పాటు చేశామన్నారు. 8 ఎకరాలు నలుగురు రైతులకు సంబంధించిన భూమి పాసుపుస్తకాలు ప్రభుత్వమే ఇచ్చిందని రైతులుతెలిపారు. ఆస్థలం స్మశానభూమిది అయితే పాస్‌పుస్తకాలు అధికారులు మాకెందుకు ఇస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిరుపేద రైతులమని, బ్యాంకులలోను బయట వ్యాపారులతో అప్పులు చేసి పత్తి పంటను సాగు చేశామన్నారు. తమకు తెలియకుండా పొలంలో జెసిబి సహాయంతో పత్తి పంటలు దౌర్జన్యంగా తొలగించి స్మశానం కోసం కేటాయించడం తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించండి

- అన్ని మున్సిపాలిటీల్లో ప్రభుత్వ స్టాల్స్ ఏర్పాటు చేయాలి
- సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్



సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా నిత్యవసర సరుకుల



హాజరైన అధికారులు, హోల్‌సేలర్లు, రైస్‌మిల్లర్లు

ధరలను నియంత్రించాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో హోల్‌సేల్, రైస్‌మిల్లర్లతో సంయుక్త కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని 7 మున్సిపాలిటీల పరిధుల్లో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు సోనమసూరి, బిటి బియ్యం కిలో రూ.44లకు, కందిబేడలు కిలో రూ.135లకు విక్రయించాలని సూచించారు. నిత్యవసర సరుకుల ధరలు బయటి మార్కెట్‌లో ఎక్కువ ధర పలుకుతున్నాయని, ప్రభుత్వ స్టాల్స్ నందు లాభాపేక్ష లేకుండా తక్కువ ధరకు విక్రయించాలన్నారు. ఈ స్టాల్స్‌కు ప్రత్యేక బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు తినే వస్తువులకు ఎక్కువ ధరలు ఉండరాదన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి తామంతా సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వంశీకృష్ణ, మార్కెటింగ్ ఎడి మూర్తి, హిందూపురం హోల్‌సేల్ ఫుడ్ గ్రేయింగ్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవర్ధన్ గుప్తా, సిఎస్‌డిటిలు, హోల్‌సేల్ మర్చంట్ అసోసియేషన్ వ్యాపారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మరవకొత్తపల్లిలో జగనన్న సురక్ష

**చిలమత్తూరు, జూలై 15 ప్రభాతవార్త**

మండలంలోని చిలమత్తూరు సచివాలయం-2, మరవకొత్తపల్లిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 1230 సర్టిఫికెట్లను లబ్దిదారులకు అందచేసినట్లు ఎంపిపి పురుషోత్తంరెడ్డి తెలిపారు. చిలమత్తూరు గ్రామ సర్పంచు సంధ్య జగనన్న సురక్ష కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ అందరికి సంక్షేమ పథకాలు అందచేయాలనే ఉద్దేశ్యంతోనే జగనన్న సురక్ష ద్వారా సంక్షేమ పథకాలకు అవసరమయ్యే దృవీకరణపత్రాలను అందచేయడం జరుగుతోందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామకృష్ణరెడ్డి, హరీష్, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం మంచి చేయాలన్న ఉద్దేశ్యమే జగనన్న సురక్ష కార్యక్రమం - ఎమ్మెల్యే





ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామ సర్పంచ్ యూసఫ్, జయశ్రీ, కన్వీనర్ రాజశేఖర్ , జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**నల్లచెరువు, జూలై 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కె.పూలకుంట గ్రామ సచివాలయం నందు శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రజల కోసం మంచి చేయాలన్న ఉద్దేశ్యంతో మరో అడుగు ముందుకేసి నేడు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార యక్రమం ద్వారా గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ ద్వారా ప్రభుత్వం అందజేయూ సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతున్నదన్నారు. అంతేకాకుండా గ్రామీణ స్థాయిలో మండల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వెసులుబాటు కల్పించారన్నారు. ఇలాంటి పాలన ఈ విధంగానే కొనసాగాలి అంటే జగన్‌మోహన్‌రెడ్డి మనందరి అండదండలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శకుంతల, తహసిల్దార్ రవికుమార్, ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, ఎంపిటిసిలు భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు, యూసుఫ్, శ్రీనాథ్‌రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, జేఏసి మండల ఇన్‌చార్జ్లు రాజశేఖర్, విఆర్ఓ రమణప్పనాయుడు, నాసు నరసింహులు, నాగభూషణ యాదవ్, మాజీ సర్పంచ్ అక్బర్, సచివాలయ సిబ్బంది, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే మ్యుమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం

- జగనన్న సురక్షా కార్యక్రమంలో ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి



జగనన్న సురక్షా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి

**తలుపుల,జులై15,ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే మ్యుమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జగనన్న సురక్షా కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి తెలిపారు. మండలపరిది లోని ఉడమలకుర్తి గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్షా కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. వీటికి తోడు మరో అడుగు ముందుకేసి నేడు జగనన్న సురక్షా కార్యక్రమాన్ని తీసుకొచ్చారని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను వాలంటీర్ ద్వారా ఉచితంగా అందచేయటం జరుగుతోందన్నారు. సచివాలయాలలో నిర్ణయించిన తేదీ నాడు ప్రజలకు అదికారులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తెలసుకొనేందు వెసులుబాటు కల్పించారన్నారు. ప్రజలు జగనన్న సురక్షా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 11రకాల సేవలను ఉచితంగా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రఫినాయక్, ఎంపిటీసీ వెంకటేష్, మండల జెఎసి కన్వీనర్ రమణ, తలుపుల ఉప సర్పంచ్ డి,కె.బాబు మాజీ సర్పంచ్ ఫయాజ్ అహమ్మద్, అదికారులు తహశిల్దార్ శ్రీదర్, ఎంపిడిఓ కిరణ్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

-కొనకొండ్లలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపులో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరు వాత ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహ న్‌రెడ్డి నేతృత్వంలో పార్టీలు, రాజకీయ లకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నా యని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్లతో శనివారం సర్పంచ్ ఇందిరమ్మ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు 11రకాల సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. సభలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఇంటింటికీ లబ్ది చేకూరుతోందన్నారు. సీయం జగన్ అనుక్షణం ప్రజలకు మేలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంపైనే దృష్టి పెడుతున్నారని ఆయన పాలన నేడు దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అయితే ప్రతిపక్ష పార్టీల నాయకులు చంద్రబాబు, పవన్ తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ప్రజలు వారిని పట్టించుకోవడమే మానేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, రమావత్ దేవిబాయి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, తహశీల్దార్ అనీల్‌కుమార్, ఎంపీడీఓ విజయ లలిత, ఎంఈఓ ఎర్రిస్వామి పాల్గొన్నారు.

## చంద్రబాబును కలుసుకున్న సంగాసుధాకర్



నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడుతున్న సంగాసుధాకర్

**పుట్టపర్తిరూరల్, జులై 15, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు సంగాసుధాకర్ కలుసుకున్నారు. ఈ మేరకు శనివారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయం నందు చంద్రబాబును కలుసుకొని పుట్టపర్తి నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితుల గురించి చర్చించినట్లు తెలియజేశారు. గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలను చం ద్రబాబుకు వివరించానన్నారు. ఈ సందర్భంగా పార్టీ పునర్వయిభవం కోసం కృషి చేయాల్సిందిగా చంద్రబాబు సూచించారు. పార్టీ కోసం కష్టపడే వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారన్నారు.

## మణిపూర్ రాష్ట్రంలో జరిగిన హింసాకాండను వ్యతిరేకించండి

- మణిపూర్ పాపం బిజెపిదే.. - ఏపి మహిళా సమాఖ్యజిల్లా కార్యదర్శి పద్మావతి

**కళ్యాణదుర్గం టౌన్, జులై 15 ప్రభాతవార్త :** మణిపూర్ రాష్ట్రం లో జరిగిన హింసా కాండను ప్రజలు వ్యతిరేకించాలని, మణిపూర్ పాపం బిజెపిదేనని, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శిలు పార్వతి ప్రసాద్ పద్మావతి అన్నారు. మణిపూర్‌లో మైనార్టీ మహిళలపై జరిగిన దాడిని ఖండిస్తూ, జాతీయ మహిళా నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయండి అనే నినాదంతో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం టీ సర్కిల్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శిలు లక్ష్మిదేవి, కవిత అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు పార్వతి ప్రసాద్, పద్మావతి పాల్గొని మాట్లాడుతూ.. గత రెండు నెలులగా మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను పరిశీలించడానికి వెళ్లిన భారత జాతీయ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి అనీ రాజా, జాతీయ ఉపాధ్యక్షులు నిషా సిద్దు అడ్వకేట్ దీక్ష దీవేదిలపై మణిపూర్ బిజెపి ప్రభుత ం అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎస్ఎఫ్ఐడబ్ల్యూ అనంతపురం జిల్లాలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. మణిపూర్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్దేశ్య పూర్వకంగా ఆధిపత్య వర్గమైన నీతి అనేవారు మైనార్టీలుగా ఉన్న కుకి అనే గిరిజన ప్రజల మీద దాడులకు పాల్పడుతూ హింసాత్మక సంఘటనలు జరుగుతూ ఉన్నప్రధాని నరేంద్రమోదీ పట్టించు కోకపోవడం సిగ్గుచేటుఅన్నారు. ఈకార్యక్రమంలో కళ్యాణదుర్గం సిపిఐ నాయ కులు, మహిళాసమాఖ్యనాయుకులు, రైతు, వ్యవసాయ కార్మికసంఘం నాయ కులు విద్యార్థి నారాయకులు, మహిళా సమాఖ్య నాయకులు హసీనాబేగం, కుపిత బేగం గౌరవాధ్యక్షులు కమ్మక్క, యశోధమ్మ, లక్ష్మిదేవి, జయమ్మ, సునీత, ఈరక్క, గౌరమ్మ హసీనా, రేవతి తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న దృశ్యం